సుందర మందారాలు

స్వామి సుందర చైతన్యానంద

సాధన సోపానాలు

S. Subba Rao

స్వామి సుందర చైతన్యానంద

సుందర మందారాలు

ప్రథమ కెరటం 1982-2000 కాపీలు
ద్వితీయ కెరటం 1983-2000 కాపీలు
తృతీయ కెరటం 1984-2000 కాపీలు
చతుర్థ కెరటం 1686-2000 కాపీలు
పంచమ కెరటం 1987-2000 కాపీలు

మూల్యము : **2-00**

ముద్రణ :
సాందీపని ప్రెస్
సుందర చైతన్య ఆశ్రమం
ధ వ ళే శ్వ ర ం.
పిన్ : 533 125.

S. Subba Rao



RAO'S HOME LIBRARY
Book No. 104 Dt. ....

స్వామి సుందర చైతన్యానందజీ

S. Subba Rao

సుందర మందారాలు

RAO'S HOME LIBRARY
Book No.........Dt..................

S. Subba Rao

ముందుమాట

మాట చెప్పాలని వుంది. ముందుమాటనే సరికి మందు మ్రింగినట్లుంది. ముందుమాటకు-వెనుక చేతకు పొత్తుకుదరని ఈ రోజుల్లో ముందుమాట అనే పదమే భయాన్ని కల్గిస్తున్నది. అయినా రచనలో మాట ఇంపు ప్రవచనంలో పాట సొంపు ముడిపడియున్నందున తెంపువేసి రెండు మాటలతో ఈ పుస్తకాన్ని మీవద్దకు పంపుతున్నాను.

మిత్రమా! గడచిన నిముషం తిరిగి రాదు. కదిలే ప్రతి నిముషముతో నీవూ కదిలి పెద్దవాడగుచున్నావు. శరీర పటుత్వం క్షీణి

స్తున్నది. ఇంద్రియాలు పట్టుతప్పుతున్నాయి. మనస్సు పేలవమగుచున్నది. బుద్ధి బలహీనపడుచున్నది. చేసినదెంతో వుందంటావు. సత్యాన్ని చవిచూసిందేముంది? ఆలోచించు. ఆడిన ఆటనే విసుగులేకుండా ఆడుతున్నాము. పాడిన పాటనే విరామం తెలియక పాడుతున్నాము. ఆటకట్టు ఎంతోదూరం లేదు. పాట గుట్టు ఎంతోకాలం దాగదు. సాలీడు గూటిని కట్టే ప్రయత్నములో వల్లకాటిని నిర్మించుకొను రీతిన మన ఆట పాటలనెడి చిదుగులతో మన చితిని మనమే అంటించుకొంటున్నాము.

సోదరా ! బుద్ధినుపయోగించి చూడు. బంధమోక్షాలను మనస్సే చిత్రిస్తున్నది. రాగద్వేషాలను సృష్టిస్తున్నది. కామక్రోధాలను కదిలిస్తున్నది. ఆవేదన నందిస్తున్నది. చెడిన మనస్సు నిన్ను ఆడిస్తున్నది. చెడని మనస్సు నీకు తోడై నడుస్తున్నది. మనస్సుకు పరిపుష్టిని కల్పించు. సంకల్పాలను పరిశీలించు. ఈ ప్రపంచమొక చక్కటి పాఠశాల. విశిష్ట విజ్ఞానమును విశేషముగా పంచే ధర్మశాల. నిస్సార ప్రాపంచిక జీవన ముడిసరుకును అమృత తుల్యమైన ఆధ్యాత్మికాహారముగా తయారుచేసే ఆదర్శ పాకశాల. ఈ ప్రపంచ పాఠశాలలో నీవు విజ్ఞాన పాఠములను అసంఖ్యాకముగ అభ్యసించవచ్చు. అవకాశాన్ని

ఉపయోగించుకొంటే అమర జీవనము. జార విడచుకొంటే మరణమాసన్నము.

" ఏకమైన మంచి నీలమొక్కటి చాలు "

తరించడానికి ఒక్క వాక్యముచాలు. అజ్ఞానము అంతరించడానికి ఒక్క సూక్తిమేలు. మంచి మాట మంచి ఆలోచననిస్తుంది. మంచి ఆలోచన మంచి జీవితాన్ని అందిస్తుంది. బ్రతుకు బాటనే సరిచేస్తుంది.

"నీవెవరివో ఆలోచించి తెలుసుకో" అనేవారు భగవాన్ రమణమహర్షి. ఆ మాట ఎందరినో అంతర్ముఖులను చేసింది.

" భయమే మరణము. నిర్భయుడవై జీవించు" అని గర్జించారు స్వామి వివేకానంద. ఈ సందేశము ఎందరినో శక్తి వంతముగ చేసింది.

"నీ విధికి నీవే కర్తవు" అన్నారు స్వామి రామతీర్థ. ఆ వాక్యము ఎందరినో ఉత్తేజితుల్ని చేసింది.

"తత్త్వమసి" అన్నది ఉపనిషత్తు. ఈ మహావాక్యము ఎందరినో ప్రభావితం చేసింది. చేస్తున్నది.

"ఉద్ధరే దాత్మ నాత్మానాం"అన్నది గీతామాత. తన ప్రబోధముద్వారా ఎందరినో కార్యరంగములోకి దింపింది.

ఏదయినా వింటే రుచి తెలియదు. తింటే తెలుస్తుంది. ఆలకిస్తూ ఆవలించడం-ఆవలిస్తూ ఆలకించడం కాదు చేయవలసింది. ఆచరిస్తూ ఆలపించడం-ఆలపిస్తూ ఆచరించడం. ఇదియే సనాతన ధర్మజీవనం.

ప్రారబ్ధం వేసే మొట్టికాయలు తింటూ పసితనంలోనే ప్రవచనానికి పూనుకొనడం జరిగింది. ప్రవచన ప్రభావము కొందరిలో బాగా ఆవిష్టమైనది. శ్రద్ధగా విన్నారు. విన్నవి మరుపొస్తున్నందున గ్రంథాలు వ్రాయమన్నారు. సరె! కాదంటే తప్పుతుందా! వ్రాయడం జరిగింది. ప్రచురించడమూ అయింది. భలే బాగున్నాయని కొందరు. బాగున్నాయిగాని చదివేందుకు సమయంలేదు

అని మరికొందరు. చిన్న చిన్న పుస్తకాలలో బుల్లి బుల్లి సూక్తులు వ్రాస్తే బాగుంటుందని ఇంకకొందరు. "వ్రాయండి" అని అందరూ.

గీతా యజ్ఞాలలో సందర్భానుసారముగ నేను తెలియజేసిన మహాత్ముల మాటలను, నేను రచించిన సూక్తులను చేర్చి "సుందర మందారాలు" అను నామధారణ జేసి 1982వ సంవత్సరము ఏప్రియల్ మాసములో ప్రచురించడము జరిగింది. ఈ గ్రంథముయొక్క అవసరాన్ని భక్తులు అధికంగా గుర్తించుటచేత ఆ తరువాత నాలుగు ముద్రణలు జరిగాయి. ఇది పంచమ ముద్రణము.

భక్తులారా! అందించేవాడు అచ్యుతుడు. అందుకొనేవారు ఆర్తులైన భక్తులు. అయితే ఇందులో నా పాత్ర ఎంతవరకు? భగవత్స్వరూపులైన మీ అందరికి ఒక్క నమస్కారము సమర్పించుకొని ఇందులోని ఒక్కసూక్తినైనను ఆచరించమని అర్థించడమే

అధ్యయనం చేసిన విషయాన్ని ఆచరించగలిగితే మీకు ఫలితం మాకు ప్రతిఫలం. ప్రయత్నించండి. ఫలితాన్ని చవిచూడండి.

భగవత్సేవలో

మీ

స్వామి **సుందర చైతన్యానంద**

S. Subba Rao

RAO'S HOME LIBRARY

Book No.........Dt.................

సుందర మందారాలు

1 ప్రేమ వనంలో పెరిగేదికాదు. దారిలో దొరికేది కాదు. హృదయంలో కదిలేది. మదిలో మెదిలేది.

2 నిష్కామసేవయే జీవన మాధుర్యము. నిష్కళంక ప్రేమయే జీవనాధారము. నిర్మల అంతః కరణయే జీవనప్రగతి. నిర్వికల్పానందమే జీవనజ్యోతి.

3 స్వార్థమెవరో కాదు. అజ్ఞానానికి కూతురు. అహంకారానికి చెల్లెలు. అభిమానానికి కోడలు. అవివేకానికి అత్త.

4 భగవంతుడు కావాలా? అయితే అందరిని ప్రేమించు. ఆనందం కావాలా? అయితే అభాగ్యులకు సేవచేయి.

5 శిష్యుని ఆధ్యాత్మిక ఆకలిని తీర్చగల వాడే సద్గురువు.

6 చితికిపోయిన బ్రతుకుబొమ్మను అతికించుకొనే ఒకానొక అవకాశమే భక్తి.

7 భగవంతుని నిరంతరము స్మరించుట యనగా మనలోని బలహీనతలను అధిగమించుట యని భావము.

8 ప్రేమరథానికి త్యాగము, సేవలనునవి రెండు చక్రాల వంటివి.

9 అమరత్వాన్ని ప్రతిధ్వనించే అమృత గానమే జీవితము.

10 బలహీనులకు బలము, ధనహీనులకు ధనము దయాస్వరూపుడైన భగవానుడే.

11 విశ్వవిద్యాలయంతో చదువు ముగుస్తుంది. జీవితాంతము వరకు విశ్వములో విద్య సాగుతూ ఉంటుంది.

12 నీటితో శరీరము శుభ్రపడుతుంది. సత్యముతో మనసు ప్రకాశిస్తుంది జీవుడు తపస్సుతో తరిస్తాడు. జ్ఞానంతో బుద్ధి వికసిస్తుంది.

13 నిత్యవేదాంత శ్రవణము చరాస్థి. ఆత్మానుభవము పొందుట స్థిరాస్థి.

14 ఒకచిన్న విత్తనమునుండి బ్రహ్మాండమైన వృక్షము ఆవిర్భవించునట్లు, నీ నుండి కదులుచున్న ప్రతి చిన్న ఆలోచన నీ భవిష్యత్తును చిత్రిస్తుంది.

15 నవ్వడం మరచిపోయిన వాడు నిరాశా వాది. మరచిపోవడానికి నవ్వేవాడు ఆశా వాది.

16 ధనం అజ్ఞానిని శాసిస్తుంది.జ్ఞానికి సేవ చేస్తుంది.

17 నరకలోకమంటూ ఉంటే అది స్వార్ధ మానవుని హృదయంలో దర్శనీయం

18 భగవంతుని భక్తి చేయడమంటే భగవంతునిలా జీవించడమని అర్ధం.

19 దృశ్యాన్ని కళ్ళజోడు రంగు ఎలా మార్చుతున్నదో విశ్వచిత్రాన్ని మనస్సు అలా కలత పెట్టుచున్నది.

20 తన ఆలోచనలు ఇతరుల ముందుంచు వాడుగాక ఇతరుల అలోచనల్ని కదిలించు వాడే నిజమైన ప్రబోధకుడు.

21 పర్వతాలు పుస్తకాలుగా, సరోవరాలు ఇంకుగా, వృక్షాలు కలాలుగా మారినా భగవంతుని కరుణను వర్ణించడం సాధ్య పడదు.

22 శాంతిలేని మతి
పతిగుణమెరుగని సతి
రాతిగుండెగల యతి
శృతిలేని గానరీతి
నిష్ఫలము, నిరుపయోగము.

23 హృదయమనే ఉద్యాన వనమందు
ధార్మిక వృక్షము నాటి సద్గుణ పుష్పము
లను తయారుచేయువారే సత్పురుషులు.

24 నిద్ర మనసుకేగాని ఆత్మకెలాకాదో బావు
దేహానికేగాని ఆత్మకు అంటదు.

25 ఆత్మీయులెవరో తెలుసుకోడానికే ఆపద
లొస్తాయి. అపోహలు, అపనిందలు నీ
జీవన శిల్పానికి తుది రూపమిచ్చే కళా
కాంతులు.

26 ప్రకృతి మాయలో భగవానుని మరచి
ఎండమావుల్ని అన్వేషించే నేత్రాలు
నెమలి కన్ను కన్నా మేలుకావు కదా?

27 మనం పుట్టింది మళ్ళీ పుట్టకుండా ఉండ
టానికి. మరణించేది మళ్ళీ మరణించ
కుండా ఉండటానికి.

28 ప్రవర్తనను బాహ్యంలో నిగ్రహించు కొనుట నాగరికత. అంతర్యంలో నిగ్రహించుకొనుట సంస్కృతి.

29 ప్రేమసమరంలో నిజమైన ప్రేమికులే మరణిస్తారు. బలహీనులు, బుద్ధిహీనులు గాయాలనుండి తప్పించుకుంటారు. నీవు నిజమైన ప్రేమజీవివైతే ప్రేమరణరంగం నుండి పరుగెత్తకు. ప్రేమించలేని పిరికి పందలు మృత్యువుచే అసహ్యించబడి జీవశ్ఛవాల్లా బ్రతుకుతారు.

30 ప్రబోధకుడివి కావాలా? అయితే దానికి ఒక్కటేమార్గం. నిన్ను నీవు ఉద్ధరించుకో.

31 నరుని నారాయణునిగా చేయడానికే నారాయణుడు నరుడై వచ్చాడు. నీవు నారాయణుడిగ మారకపోతే నారాయణుని పట్ల అన్యాయం చేసినవాడవే అవుతావు.

32 గాదెలోని ఎలుకలు ధాన్యాన్ని పాడు చేయునట్లు మనిషిలోని అహంకారము జ్ఞానాన్ని పాడుచేస్తుంది.

33 ప్రేమతో ప్రతిఒక్కరిని వీక్షించు మధు
రంగా భాషించు. మెల్లగా ఓదార్చు,
చల్లగా సేవించు.

34 మనస్సు గాలికన్నా వేగంగా ప్రయాణం
చేయగలదు. ప్రేమ మనస్సు కన్నా
వేగంగా పయనించ గలదు.అరక్షణంలో
ప్రపంచాన్నంతా ప్రేమ తన కౌగిట్లో
ఇముడ్చుకుంటుంది.

35 పెరుగుతున్న అధునిక సౌకర్యాల మధ్య
తరుగుతున్న సంతృప్తిలోనే మానవ
జాతి విషాదము దాగియున్నది.

36 నాలాగే మీరు త్యాగజీవులై జీవిస్తూ
విశ్వశోభను ఇనుమడింపజేయండని
ప్రకృతి మనకు సందేశమిస్తున్నది.

37 అసూయ మనసునావరించిన కామెర్లవాధి.

38 సజీవప్రాణులను అసహ్యించుకొని నిర్జీవ
ప్రతిమలను ఆరాధించువాడు భక్తుడు
కాలేడు.

39 ధర్మనిర్వహణలో దైవ సహాయముంది,

40 ప్రపంచముతో పోరాటము సాగించేవాడు పిరికివాడు. తనతో తాను పోరాటము చేయువాడే నిజమైన ధైర్యశాలి.

41 దీనులపై సానుభూతి చూపడం మానవత్వము. ఆదుకొని రక్షించడము దైవత్వము.

42 పునాది లోతుగావుంటే భవనము ఎత్తుగా ఉంటుంది. బ్రతుకులో బాధలుఅధికంగా ఉంటే జీవితము అందముగా తీర్చబడుతుంది.

43 జయము కలిగిందని పొంగిపోవడము కూడ అపజయమే.

44 అతినిద్ర, అత్యాహారము మనోచాంచల్యానికి, సోమరితనానికి పునాదులు

45 వెతలే జీవితానికి వెలుగుబాటను చూపే దివిటీలు

46 పాంచభౌతికమైన శరీరములో తెలియవచ్చే భగవానుడే గురుదేవుడు.

47 నీకన్నా జ్ఞానిలేడు. నీకు మించిన అజ్ఞాని కూడా లేడు.

48 జీవితమనే సాగర గర్భంలో ప్రవేశించి స్వప్రకాశమైన ఆత్మయనెడి ఆణిముత్యమును వెలికితెచ్చువాడే వేదాంతి.

49 బృందావన గోపాలుడు నీ పిలుపుకై చూస్తున్నాడు. నీ ఆహ్వానానికి నిరీక్షిస్తున్నాడు. ఏదీ? భగవన్నామాన్ని ఆశ్రయించు.మనసారా కీర్తించు. పరుగు పరుగున వచ్చి నీ ప్రక్కన నిలుస్తాడు.

50 నిన్ను చంపలేని చావునుగూర్చి సదా చింతిస్తూ చావడమెందుకు ?

51 మూడు రోజుల ప్రపంచ గారడిని చూస్తూ భగవంతుని శాశ్వత సంబంధాన్ని మరచిపోకు.

52 అద్దెకొంపను సింగారించడములో నిమగ్నమై యున్నావేకాని స్వంతఇల్లు కూలిపోతూవుందని గ్రహించలేకున్నావు.

53 ప్రేమరాజ్యంలో ముక్తికి విలువలేదు. కొనేవారు లేక ముక్తి మురిగిపోతుంది.

54 ప్రేమ నిశ్శబ్దంగా హృదయంలో పని చేస్తుంది. నయనాలలో తొణికిసలాడి, మాటలలో వ్యక్తమయ్యే ప్రేమ నిజమైన ప్రేమకాదు. అలా బాహ్యానికి దర్శనమిచ్చే ప్రేమలో ఏదో ఒకమూల స్వార్థం దాగి యుంటుంది. కామం కదుల్తుంటుంది.

55 అనంతములో కదిలి, అనంతములో మెదిలి, అనంతములో కరిగే నీకు అంత మెక్కడుంది ?

56 నీద్వారా భగవానుడు ఏదిచేయిస్తే అది చేయడానికి ప్రయత్నించు. కర్మలకు కర్మ ఫలాలకు తటస్థంగా ఉండటం అలవరచుకో.

57 బ్రహ్మ ముహూర్తంలో ప్రశాంతంగా కూర్చొని హృదయపు లోతులలో తొంగిచూడు. భగవంతుని ప్రేమపలుకులు వినబడతాయి. అవినీకు తప్ప మరెవరికి వినిపించవు.

58 బంధ మోక్షాలు మనసుకేగాని ఆత్మకు గాదు.

59 శుద్ధ మనసు నీకు మిత్రుడు. అశుద్ధ మనస్సు నీకు శత్రువు.

60 నీ జీవితాన్ని భగవంతుని హస్తాల్లో ఉంచు. ఆ తరువాత అది ఎంత సౌందర్యంతో ప్రకాశిస్తుందో చూడు.

61 ప్రపంచాన్ని పరమాత్మ స్వరూపంగా భావించు దర్శించు. ప్రేమించు.

62 అహంకారాన్ని అవలకునెట్టి నీ ద్వారా పనిచేసే అవకాశాన్ని భగవంతుడికివ్వు.

63 కోరికలను తీర్చమనే వాడికిగాక, భక్తిని పెంపొందించమని అర్థించేవానికే భగవంతుని కరుణ లభిస్తుంది.

64 ఎవరి హృదయంలో నిరంతరం ప్రేమ వుంటుందో అతడెవరో కాదు. అతడే దేవుడు.

65 ప్రపంచ భారాన్నంతా భగవానుడే మోసేటప్పుడు నీ ఒక్కడి భారంమాత్రం మోయలేడా? అనవసరంగా ఆందోళన చెందుతున్నావు.

66 ప్రపంచం మారలేదని గగ్గోలు పెట్టకు. నీవెంతమారావో పరీక్షించి తెలుసుకో.

67 నిశ్చలంగా బాధల ననుభవించడము నిర్మలంగా ప్రవర్తించడము, నిర్వికారంగా జీవించడము అలవరచుకో.

68 హృదయమునుండి వెలువడిన పలుకులే ఎదుటవ్యక్తి హృదయాన్ని తాకగలవు.

69 నామము ప్రేమను చిగురిస్తుంది. ప్రేమ భగవంతుని అందిస్తుంది.

70 విశ్రాంతినిచ్చే వ్యాపారము, విజ్ఞానము నందించే విద్య, వికాసమును కలిగించే వినోదము వాంఛనీయములు.

71 నీలో కదిలే ప్రతి బాధాతరంగము నీ స్వరూపమైన ఆనందసాగరాన్ని నీకు గుర్తుతెస్తుంది. ప్రతి చావు నీకు అమృతత్వాన్ని గూర్చి ప్రబోధిస్తుంది. ప్రతి బంధము మోక్షాన్ని గూర్చి తెలియచేస్తుంది. నీనుంచి స్రవించే కన్నీరు నీలో పన్నీటివర్షం కురిపించేందుకేనని అవగతమవుతుంది. అర్థంచేసుకొనే మనసుండాలేగాని అనుక్షణం సందేశాలే అందుతాయి.

72 ప్రతివ్యక్తిలో మాధవుడు. మానవుడు ఇద్దరూ వున్నారు. నవ్వినపుడు మాధవుడు తొంగి చూస్తాడు. ఏడ్చినపుడు మానవుడు పొంగివస్తాడు.

73 విజ్ఞానము నందించలేని విద్య దుఃఖ హేతువు.

74 అన్యాయ మార్గంలో పయనించి లాభం గడించుట కన్నా, న్యాయ మార్గంలో నడచి నష్టం పొందుట మంచిది.

4)

75 విశ్రాంతి తీసుకొను సమయము కూడా లేకుండా శ్రమించడమే నిజమైనవిశ్రాంతి.

76 ఒకసారి వివాహము చేసుకోవడము ఉత్తమము. రెండవసారి చేసుకోవటము అధర్మము మూడవసారి చేసుకోవడము నీచము.

77 వాచా వేదాంతులకు ధర్మం తెలుసు. అనుష్ఠాన వేదాంతులకు ధర్మ రహస్యం తెలుసు.

78 జీవితములో ఏతప్పు చేయనివాడు మంచి చేయగలడని విశ్వసించడం కష్టం.

79 మత్తుపానీయముల అవసరం లేకనే మైకమును కలిగించునది ప్రేమ.

80 వినోదం చేయిపట్టుకున్నావా ! విషాదం ఆలింగనం చేసుకుంటుంది. అతిభాషణ అనర్థాన్ని తెచ్చిపెడుతుంది.

81 పంచదారలో మాధుర్యమున్నట్లు ప్రతి ప్రాణిలో దైవత్వమున్నది.

82 నావఎటుతిరుగుతున్నా దిక్సూచి ఉత్తర దిక్కునే చూపుతున్నట్లు దేహేంద్రియాలు ఏకర్మ లాచరిస్తున్నా మనసు భగవానుని యందు లగ్నంకావాలి.

83 కష్టాలు ఆహ్వానించగానే ఆలస్యం చేయకుండా వస్తాయి. ఆహ్వానించే అలవాటును వదలిపెట్టు. కష్టాలతో జీవించే సామరస్యం నీకులేదు.

84 తప్పు అందరూ చేస్తారు. అధములు చేసిన తప్పులే మరల చేస్తారు.

85 విత్తనము తననుతాను భూమిలోనశింప చేయడం వలననే మహావృక్షంగా మార గలిగింది. స్వార్ధత్యాగం చేతనే మన జీవితంలో ఘనవిజయం సాధించగలం.

86 సద్గతిని పొందడానికి యత్నించు. దుర్గ తిని అనుభవించడానికి సిద్ధంగా వుండు. కలిగింది అనుభవించడం లోనే మాన వుని ఔన్నత్యం దాగివుంది.

87 విజ్ఞానంతో అపరాధిగా బ్రతుకుటకన్నా, అజ్ఞానంతో నిరపరాధిగా జీవించడమే మంచిది.

88 పిచ్చివాడుగా బ్రతకడం నీ అభీష్టమైతే ప్రాపంచిక విషయముల కొరకు గాక పరమాత్మ సన్నిధిని చేరడానికి ఆ ప్రయత్నముచేయి.

89 శీలములేని మనిషి బాణములేని ధనస్సు వంటివాడు.

90 గతస్మృతులు-భావిఊహలు, ఈ రెండు స్తంభాలమధ్య మనజీవితం ఉరితీయ బడుచున్నది.

91 మోకాళ్ళపై కూర్చుని జీవించుట కన్నా పాదాలపై నిలబడి మరణించుట మేలు.

92 అజ్ఞానము ఆధిపత్యము వహించినచోట జ్ఞాని మూగవాడుగామెలగడమే జ్ఞానము.

93 పుట్టినరోజు కానుకగా తండ్రి నిర్జీవమైన బొమ్మలను కొని పెడతాడు. మనము పుట్టగానే జగత్పతియైన భగవంతుడు జన్మదిన కానుకగా సజీవమైన జీవితాన్ని ఇచ్చాడు.

94 అసహనాన్ని చక్కగా దాచగలిగే కళే సహనము.

95 ఒకరిని గురించి వినరాని మాటలు వింటే వెంటనే మరచిపో. చెప్పుకోదగ్గ మాటలు వుంటే నిస్సంకోచంగా చెప్పేయి.

96 శరీరమను ప్రమిదలో అహంకారమనే వత్తినివేసి ప్రాణమను నూనెపోసి వెలిగించు. ఆ వెలుగులో నిన్ను నీవు తెలుసు కుంటావు.

97 తోటినావికుని నావకు తెడ్డు వేయడం అలవరచుకో. నీపడవ క్షేమంగా తీరం చేరుతుంది.

98 భగవంతుడు మానవుని సత్యశీలునిగా తయారు చేయలేదు. సత్యాన్వేషిగా సృష్టించాడు.

99 దుర్జన సాంగత్యము కంటే ఏకాంతజీవనమే శ్రేయోదాయకము.

5)

100 లోతైన పునాదిపై ఎత్తైన భవనాన్ని నిర్మించి విర్రవీగడం నీ అహంభావ ప్రదర్శనకాదా ? కాలిపోయే శరీరాన్ని కూలిపోయే భవనాలు కాపాడుతాయా? కాలగర్భంలో అన్నీ కలసి పోతాయి. ఈ సత్యాన్ని గ్రహించబట్టే యుగాల తరబడి జీవించే చిరంజీవత్వం గల మార్కండేయ మహర్షి తనమనుగడకు పూరిగుడిసె నేర్పరచుకున్నాడు.

101 వేదాంతి తర్కానికి దూరముగాపోడు. తర్కాన్ని దాటిపోతాడు.

102 ఔషధం జీవితాన్ని పొడిగించవచ్చు.
పాపు వైద్యుని కూడ వదలి పెట్టదు.

103 గ్రంథానికి మూల్యం ఎవరూ చెల్లించలేరు. అది ముద్రణకు మాత్రమే.

104 విజ్ఞాని ధర్మమీమాంసలో ఉంటాడు.
అజ్ఞాని మాంస మీమాంసలో ఉంటాడు.

105 భగవంతుడు విశ్వాన్ని సృష్టించాడు.
మానవుడు ఆ విశ్వంలో పట్టణాలు, గ్రామాలు నిర్మించాడు.

106 సత్పురుషులమధ్య ఉన్నంతమాత్రాన సత్సంగము అనిపించుకోదు. దేవాలయపు గోడలకు దేవుడు తెలియదు.
సభావేదికకు సందేశం అర్ధం కాదు.
జపమాలకు జపంతెలియదు. ఆశ్రమంలోని గోవుకు వేదాంతం అర్ధం కాదు.

107 ఇద్దరు దొంగలు కారాగారములో ఉన్నారు. ఒకడు ఎప్పుడూ నేలనే చూస్తూవుంటాడు. మరొకడు నింగినే వీక్షిస్తుంటాడు.

108 తనలో జన్మించిన ముత్యాన్ని గురించి సముద్రానికెంత తక్కువ తెలుసో తనలో ఆవిర్భవించిన మహాత్ముల గురించి ప్రపంచానికి అంతే తెలుసు.

109 గాలితాకిడిచేత మేఘాలు చెల్లాచెదరౌ నట్లు భగవన్నామముచేత ఐహికవాసనా మేఘాలు చెదిరిపోతాయి.

110 దీపం లేనపుడే ఇంట్లో దొంగలు జొరబడతారు. జ్ఞానజ్యోతిని వెలిగించు. కామక్రోధాది చోరులు నీలో ప్రవేశించలేరు.

111 బాధాకరము, దుఃఖకరమైన కర్మలు చేస్తున్నప్పటికీ తనను ఎల్లప్పుడూ విశ్రాంతిలోనే ఉంచే ఒక అలవాటుని అలవరచుకోవాలి.

112 చెడును గూర్చి కాకిలా గోలచేయకు. మంచినిగూర్చి కోయిలలా గానంచేయి.

113 దీపము వెలుగు నూనెపై ఆధారపడి యున్నట్లు, నీవు ఆచరించాలనుకొనే బ్రహ్మచర్యము నీవు తీసుకొనే ఆహారముపై ఆధారపడి ఉంటుంది.

114 నీది నాది అంతయూ నీదే అనేవాడు త్యాగి. నాది, నీది అంతయూనాదే అనేవాడు లోభి.

115 కత్తిరించడం వలన పూల కంచెలు సుందరముగ శోభాయమానమగునట్లు విమర్శల వల్ల మనం ప్రకాశిస్తాము.

116 మహాత్మునికి దివ్యమైన గతం ఉంటుంది. మహాపాపికి ఉజ్జ్వలమైన భవిషత్తు ఉంటుంది. పాపికి పుణ్యాత్మునికి మధ్య గల తేడా ఇంతే.

117 మహాత్ములను నిందించువాడు మహాపాపి.

118 మాట్లాడటం మానేసి వినడం అలవరచుకో. నీనుండి పొంగి పొరలే నీ మాటలు నిన్ను చెవిటివాణ్ణి చేస్తాయి.

119 నీవు ఎంతగా దేనిని పొందియున్నావో దానిచేత అంతగాబద్ధుడవై యున్నావు.

120 నీవు జీవించు. ఇతరులని జీవించనీ.

121 సుఖానుభూతిలో అజ్ఞాని పొందు ఆనందముకన్నా దుఃఖానుభవములో జ్ఞాని పొందు సుఖమే ఉత్కృష్టమైనది.

122 చెట్టు తనపండు తాను తినదు. నది తన నీరు తాను త్రాగదు. అట్లే సత్పురుషులు తమ జీవితములో ప్రతి పని ఇతరుల కొరకే చేస్తారు. ఇతరుల సుఖాన్నే చూస్తారు.

123 తన జీవితములో కళను సృజించువాడే నిజమైన కళాకారుడు.

6)

124 దుర్మార్గుని హృదయము అతని వాక్కులో గోచరిస్తుంది. సన్మార్గుని వాక్కు అతనిహృదయములో ప్రస్ఫుట మౌతుంది.

125 విశ్వాసము అనేది చాలా విలువైనది. అది మానవుడికి దారపోసి దివాలా తీయకు.

126 తన అజ్ఞానాన్ని గూర్చిన జ్ఞానములేక పోవడమే అజ్ఞాని గొప్పతనానికి నిదర్శనము.

127 మనిషికి దుఃఖం రెండు విధాలుగా వస్తుంది. ఒకటి తానుకోరింది సాధించ లేకపోవడం వలన. రెండవది తాను కోరింది సాధించడం వలన.

128 హృదయమనే ఒరలో ప్రపంచము, పరమాత్మ అనే రెండింటిలో ఏ ఒక్కటో నిర్ణయించుకో.

129 ఆశించడము వలనగాక అర్హతను కలిగి యుండుట వలన దేనినైనా పొంద గలవు.

130 మనం నివసించే ప్రపంచము అద్దాల మహలు వంటిది. నవ్వుతావా – అదీ నవ్వుతుంది. ఏడవగలిగితే అది ఏడుస్తుంది.

131 తన్ను చంపుకోవాలంటే ఒక్క గుండు సూది చాలు. ఇతరుల నెవరినైనా చంపాలంటే కత్తులు, తుపాకులు కావాలి. తాను తరించాలంటే ఒక వాక్యం చాలు. ఇతరులను తరింప చేయాలంటే గ్రంథులు ఊడిపడేలా గ్రంథాలు అధ్యయనం చేయాలి.

132 కుండలు వేరైనా మన్నొకటే. సొమ్ములు వేరైనా బంగారమొకటే. ఆవులువేరైనా పాలొకటే. శరీరములు వేరైనా అందలి ఆత్మ ఒక్కటే.

133 కోరికలు నెరవేర్చుకోవడంగాక కోరికలు లేకుండా చేసుకోవడం వలన మనిషి సుఖపడతాడు.

134 అలసట పుచ్చుకోవడంలో ఉందిగాని ఇచ్చుటలో లేదు.

135 ప్రేమదృష్టి లేనివాడు సర్వేశ్వరుని చూడలేడు. ప్రేమనేత్రాలకు దోషాలు కనిపించవు.

136 స్త్రీలు మాతృమూర్తులుగా గౌరవించబడే సంఘములో దేవతలు పుడతారు. స్త్రీలు అవమానింపబడే సమాజంలో రాక్షసులు సంచరిస్తుంటారు.

137 జీవితాన్ని తెలియజేయలేని చదువు శ్మశానంలో నక్కల అరుపులాంటిది.

138 నీవు చిన్నవాడివైతే ప్రపంచము చాల పెద్దది. నీవు పెరిగావా ప్రపంచము చాల చిన్నదై పోతుంది.

139 నీకు ఏమి జరిగింది అనికాదు సమస్య. నీద్వారా జరిగిందేమిటా అని.

140 నీవు దేనిని వెదుకుతున్నావు? నీవు వెదుకుతున్నది నిన్నే. వెతకటం ఆపు. నిన్ను నీవు తెలుసుకుంటావు.

141 బుద్ధితో తర్కించి భగవంతుని తెలుసు కోవటమనేది చెవులతో చూడటానికి చేసే ప్రయత్నం వంటిది.

142 పరిస్థితులు మనిషి అధీనములో ఉండవు. కానీ ప్రవర్తన తనఅధీనమే.

143 వాంఛాతీతుడవైతే వాంఛ ఫలిస్తుంది.

144 దీపము ఓకటిలో వెలుగుతుంది. నీవు వెలుగులో వెలుగుతావు.

145 దుఃఖభాగుల కోవలో చేరకు. నీవు సూర్యులకు సూర్యుడివి. అది తెలుసు కున్నావా, పరిస్థితులనే మేఘాలు చెదరి పోతాయి. కష్టాలనే మంచుతెరలు కరగిపోతాయి.

146 భక్తుడు భగవంతుని మరచి ఉండలేడు. భగవంతుని మరచి ఉండగలిగేవాడు భక్తుడు కాదు.

147 బాహ్యసుఖాలు త్యజించినపుడు అంతరంగిక ఆనందం లభిస్తుంది.

7)

148 నీ దుఃఖానికి కారణమేదైనా కావచ్చు. ఎవరైనా కావచ్చు. నీవు మాత్రం ఎవరిని దూషించకు. దుఃఖములో ముంచకు.

149 చేయదగిన పనిని విడచిపెట్టడము, చేయకూడని పనిని చేయడము పతన హేతువులు.

150 దీర్ఘ జీవితము ధన్యజీవితమని చెప్ప లేము. కానీ ధన్యజీవితము దీర్ఘ జీవిత మనుట నిస్సందేహము.

151 సంకల్పాలను అంతముచేయుట దుస్సా ధ్యము. ఆరంభించుట సులభసాధ్యం.

152 ప్రేమ తెలియనివాడు పరమాత్మను పొందలేడు.

153 అందమైనది ఆదర్శవంతము కాకపో వచ్చు. ఆదర్శవంతమైనది అంద ముగా కన్పిస్తుంది.

154 పోరాటమే నిన్ను పెంచుతుంది.

155 జ్ఞానమే సుగుణము. అజ్ఞానమే దుర్గు ణము.

156 సంసారసాగరంలో మునిగిపోవు వ్యక్తిని రక్షించు నౌకయే భక్తి.

157 పరమానంద ప్రాప్తికి పవిత్రతయే సోపానము.

158 తక్కువగా మాట్లాడటమే ఎక్కువ తెలిసిందనడానికి ఆధారము.

159 పక్షి గగనాన విహరించిన పిదప తన జాడలెలా మిగలవో, మనసులో ఆలోచనలు నడిచిన పిదప అవి మనసులో తిష్టవేయకూడదు.

160 సుఖంగాని, దుఃఖంగాని మనం కోరదగినవి కావు. ఈ రెండు కూడాను మన స్వరూపాన్ని మభ్యపెట్టేవే-మైమరపింప చేసేవే.

161 భగవానుని పవిత్ర పద సరోజములే సాధుపురుషులకు ఆశ్రమాలు.

162 స్వప్నమున కలిగిన కష్టాన్ని పూరించుకొనుటకు మేలుకొనుట యొకటే మార్గము.

163 స్వప్నంలోకూడా కామవాంఛలు కదలనివాడే నిజమైన బ్రహ్మచారి.

164 పోయేవాటిని పట్టుకుంటే ఆగుతాయా? ముట్టుకుంటే మిగుల్తాయా? పోకతెలియనిదాని తోకపట్టుకో. రాకపోకల గుట్టు తెలుసుకుంటావు.

165 ముందు నమస్కార బాణాలు-వెనుక
తిరస్కార శరాలు ప్రయోగించే
శిష్యులు గురు భాస్కరునికి పట్టిన
గ్రహణ జాడ్యాలు.

166 నయనములలో నిలువలేని కాటుక
కన్నీటితోపాటు కదలి రాధాదేవి
ఎర్రటి చెక్కిలిని కృష్ణవర్ణం చేసిందట.
ఆహాఁ రాధ ఎంతటి పుణ్యజీవియో
కదా !

167 ఆవేశములంతరించని వ్యక్తి ఆధ్యా
త్మిక విద్య కనర్హుడు.

168 అభిమానించి ఆరాధించగలిగిన
వ్యక్తిని కూడ అనుమానించి అస
హ్యించుకోవడానికి విషయాసక్తులగు
మానవులు వెనుకాడరు.

169 జీవత్వపనెడి రోగనివారణకు సర్వేం
ద్రియ నిగ్రహమను అనుపానముతో
ఆత్మ విచారమను ఔషధమును
సేవింపవలెను.

170 నేరస్థుణ్ణి చట్టము కొద్దిగా శిక్షిస్తుంది.
మనసు తీవ్రంగా బాధిస్తుంది.

171 శ్రీకృష్ణ సందర్శన భాగ్యం కల్గిన సమయంలో నేత్రాలవెంట తన్మయత్వంతో పొంగిపొరలే ఆనందాశ్రువులు కృష్ణదర్శనాన్ని నిరోధించాయని రాధ దుఃఖిస్తుంది. రాధలో కదిలే బాధే ఒక అమృతగాథ.

172 మేఘమైన జలము చల్లటి గాలితో కలిసి వడగళ్ళుగా మారునట్లు, ఆత్మ మాయతో కూడి ప్రపంచముగ గోచరమగుచున్నది. వడగళ్ళు కరిగిపోయినను నీటికి నష్టము లేనట్లు ప్రపంచము లీనమైనను ఆత్మకు నశింపు లేదు.

8)

173 ద్వైతమే భ్రాంతి. అద్వైతమే శాంతి.

174 ప్రేమను పొంది ద్వేషమును పంచే జీవులు పాలుత్రాగి విషముగ్రక్కే కోడెత్రాచు లాంటివారు.

175 "మానవసేవయే మాధవసేవ" అనిన వారిలో ఎక్కువశాతం ప్రపంచములో సమస్యలే సృష్టించారు. సేవలో మాధవుడిని చూడగలిగినవారే నిజమైన మానవసేవ చేశారు.

176 దీపమును దర్శించుటకు మరియొక దీపము అవసరము లేనట్లు, జ్ఞాన స్వరూపమైన ఆత్మను దర్శించుటకు మరియొక జ్ఞానమవసరము లేదు.

177 చందనపు కొయ్యను కొంతకాలము నీటిలో ఉంచినచో సహజమగు తన సువాసనను కోల్పోయి, దుర్గంధమును వెదజల్లును. జీవుడు ప్రాపంచిక విషయ వాసనలలో కొంతకాలము రమించగానే తన సహజానందమును కోల్పోయి దుఃఖితుడగును.

178 ఆకురాలినంత మాత్రాన చెట్టు నశించదు. శరీరము గతించినంతమాత్రాన ఆత్మ నశించదు.

179 ఎండమావిలోని నీటిచేత ఎడారి తడి కానట్లు మనోబుద్ధులలోని భ్రాంతి ఆత్మనైన నన్ను అంటదు.

180 తోలుకన్నుయొక్క దృష్టి లోపాన్ని వైద్యుడు సరిచేయగలడు. తెలివి కన్నుయొక్క దృష్టి దోషాన్ని గురువే సరిచేయాలి.

181 సర్వము భోక్తగను, మండూకము భోజ్యముగను ఒకే రాతిలో చక్కటి శిల్పమును శిల్పి మలచినాడు. ఆలోచించగా ఆ రెండింటియొక్క స్వరూపము శిలయే. అలాగే ఆత్మయందు భోక్త, భోజ్య భావముకల్పించబడినది.

182 భక్తియనెడి నదియొక్కలోతు ఇప్పటికి ఎవ్వరికి అంతుపట్టలేదు. అయినను ఇంతవరకు ఆ నదిలో దూకిన భక్తుడెవడు ప్రాణాలు పోగొట్టుకోలేదు.

183 బంగారమును పుటము పెట్టగానే దాని యందలి మాలిన్యమంతయు తొలగి ఎట్లు ప్రకాశించునో, అలాగే ఆత్మ విచారమను పుటముద్వారా జీవుడను బంగారము నందలి జీవత్వమనెడి మాలిన్యము తొలగించబడి శుద్ధ చైతన్యము భాసించును.

184 రాగద్వేషాదులతో మనస్సును కల్మషమొనర్చుకొనువాడే సంసారి. సాధన చతుష్టయ సంపత్తిద్వారా మనస్సును శుద్ధిపరచుకొనువాడే సన్యాసి.

185 భగవంతునికి నివాసస్థానమైన హృద
యమును అహంకార మాలిన్యముతో
కలుషితం చేసుకొందువేల ? అశుభ్ర
తకు ఆలవాలమైన నీ హృదయము
లోకి భగవంతుడు ప్రవేశించునని కల
గనుచుంటివా ?

186 దుర్మార్గుని మార్చడము దుర్లభమేమి
కాదు. అతడితో అద్వైతానుభూతిని
మేళవించుకొని పిచ్చిగా ప్రేమించ
డమే దానికి సూటియైన మార్గం.
ప్రేమ భాస్కరుని తేజోకిరణాల ధాటికి
అజ్ఞాన మంచుగడ్డ కరుగకపోదు.

187 చెట్టును ఫలింపచేయాలనే ఉద్దేశ్యం
తోనే తోటమాలి భూమిలో విత్తనము
నాటుతాడు. నిన్ను ఆప్తకాముని
చేయాలనే సత్సంకల్పంతోనే సద్గు
రువు నీ హృదయములో భక్తిబీజాన్ని
నాటాడు. సదవగాహన ఎరువుతో,
సంకీర్తనా జలముతో ప్రేమపోషణలో
నీలో ఆత్మానంద ఫలాన్ని ఆవిర్భ
వింపచేస్తాడు.

188 ఒక ఇనుపముక్కతో మరియొక ఇనుప
ముక్కను సరిచేయునట్లు శుద్ధమనస్సు
అశుద్ధ మనస్సును సరిచేస్తుంది.

189 నీవు భగవంతునికై ఆరాటపడి దుఃఖి
స్తావు. నీ భక్తికిమెచ్చి నీ దుఃఖాన్ని
అంతమొందించాలని కరుణామయు
డైన భగవానుడు సద్గురువును నీ
వద్దకు పంపుతాడు, ఆరాధించదగిన
గురుదేవుని అవమానించి అనుమా
నించి మళ్ళీ దురవస్థలో చిక్కుకు
పోతావు.

190 అనిత్య సంసారములో నీవుండినను,
నీలో నిత్య సంసారమును నిలుపుకో.
భక్తియను అర్ధాంగితో, శ్రద్ధయను
ఆస్థితో త్యాగమను సంతానముతో
నిత్యసంసారయాత్ర సాగించి తరించు.

9)

191 మన మనుభవించు శారీరక రుగ్మతలు,
మానసిక సంఘర్షణలు, జీవన సుడి
గుండాలు, మాధుర్యానుభూతులు,
సమస్తము ప్రారబ్ధాధీనమైయున్నవి.
అది తెలిసి నిశ్చింతగా, నిర్మలంగా
జీవించడమే మన ప్రధాన కర్తవ్యము.

192 ధనములేనిచో దారిద్ర్యముబాధించును.
ధనమున్నచో ధనాశ పీడించును.
కనుక ధనమున్నను దుఃఖమే. ధనము
లేకున్నను దుఃఖమే. అట్టి ధనము
ఎట్లు క్షేమకరమగును ?

193 మనస్సులేని మనిషి పశువుతో సమా
నము. మనస్సుగల మనిషి పశుపతికి
దూరము. మనసు ఎ కలిగి లేనట్లు
జీవించే మనిషి సాక్షాత్తు మహేశ్వర
స్వరూపము.

194 పంచదారలో తియ్యదనమున్నట్లు
ప్రతి ప్రాణియందును భగవంతు
డున్నాడు.

195 పరుసవేది ఇనుమును బంగారముగ
మార్చునట్లు, సద్గురువు ప్రసాదించు
మంత్రదీక్ష శిష్యుని ఆధ్యాత్మిక స్వర్ణ
ప్రకాశముతో నింపును.

196 సాధన సత్యముకాదు. సత్యము సాధన
లోకి రాదు. సాధకుడే సత్యము.
అది తెలిసి సాధన చేయకుండుటయే
సత్య సాధన. నిత్య వాదన.

197 పూజచేస్తావా? అయితే ఇంద్రియాలను
పుష్పాలుగ సమర్పించు. శరీరమును
ధూపముగా వుంచు. హృదయమును
దీపముగ నిలుపు. ప్రాణాలను నైవే
ద్యములుగా సమర్పించు. నీ వ్యక్తి
త్వమును పూజాసుమముగ స్వామి
పాదపద్మముల చెంతనుంచి అమృ
తత్వ ఆనందసాగరములో ఓలలాడు.

198 తన బోధద్వారా మన హృదయములో భక్తి పారవశ్యమును కలిగించువాడే ఉత్తమ గురువు. సాధనచేయనవసరం లేదని తన సంస్థకు సేవ చేయుటయే ఆధ్యాత్మిక జీవనమని శిష్యుని బలహీనతలపై స్వారిచేయువాడు సద్గురువు కాదు. శిష్యుని మనోసాగరంలో బయలుదేరిన ఘోర తుఫాను లాంటి వాడు. శిష్యుని పాడుచేయుట కవతరించిన మాయాసురుడు.

199 నీ హృదయం ప్రేమతో నిండగనే నీవు భగవానుని ప్రతిరూపమై భాసిల్లుతావు.

జలమునుండి క్షీరమును వేరుచేయు
200 నది హంసయే యగుచున్నది. అలాగే దేహేంద్రియ మనోబుద్ధుల సంఘాతము నుండి ఆత్మను వేరుచేయగలిగిన వాడే పరమహంస యగుచున్నాడు.

201 అగాధమగు సాగరములో ఆణిముత్యము లభించునట్లు అనంత జ్ఞానసాగరుడైన గురుదేవునివద్ద ఆత్మజ్ఞానమనే ఆణిముత్యము లభిస్తుంది.మిథ్యాచారులైన గురువులనే మురికిగుంటలలో లభించేది అజ్ఞాన బురదయేనని మరచిపోకు.

202 ఎన్నో పర్వతాలు పిండిగామారి నామ రూపాలు లేకుండా పోయాయి. సాగరము లెన్నో ఆవిరై పోయాయి. సుందరమైన పట్టణాలు, వన ప్రదేశాలు భూగర్భంలో కలిసి పోయాయి. ఉప్పొంగిన వరదలతో భూమాత ఒంపు సొంపులే మారిపోయాయి. ఇట్టి పరిణామశీలమైన జగత్తులో ఆనందం కొరకు గంతులేసే మానవుడు నీళ్ళు లేని బావిలో గంతులేసే కప్పలాంటి వాడు. కాదా?

203 పూర్ణత్వములో వ్యక్తిత్వము లేదు. అనేకత్వమూ లేదు. పూర్ణత్వమనేది ఒకదివ్యానుభూతి నానంగు ఏకత్వమే.

204 సంసారమొక శాపముకాదు. దురవస్థ అంతకన్నా కాదు. సంసారమనునది వ్యష్టి సమిష్టిని ఆలింగనం చేసుకొనేందుకు ఉపకరించు ఒక ప్రక్రియ మాత్రమే.

205 దేశకాల నిర్మితమైన దృశ్య ప్రపంచ చరిత్రలో స్థిరత్వమనేది కుందేటి కొమ్ములాంటిది.

206 పడవకు తూటు పడకముందే గట్టు చేరటము మంచిది. శరీరము శల్యాగతము కాకమునుపే భగవంతుని చేరేందుకు ప్రయత్నించుట క్షేమదాయకము.

207 తల్లి గర్భమునుండి ఆవిర్భవించిన శిశువు కుసుమ కోమలమై సర్వులను ఆకర్షించి ఆనందమును కలిగించునట్లు, అహంకార గర్భమునుండి బయటపడిన వ్యక్తి ప్రేమరూపంతో వినయ జీవనంతో అందరిని ఆకర్షించి ఆహ్లాదమును కలుగజేయును.

10) అలలు సము
208 సముద్రములో లేచిన అలలు సముద్రములో అణుగునట్లు నీ మనస్సు నుండి బయలుదేరిన ప్రేమతరంగాలు నీ హృదయంలో లయించిపోవాలి.

209 మహాత్ముల సేవకు ఉపయోగపడిన జీవితము సదా మాధుర్యముతో నిండియుంటుంది.

210 హృదయంలో భక్తి ప్రేమలను మనస్సులో జ్ఞాన ప్రకాశములను నింపుటమే సత్యమతము.

211 రక్షకభటునిదృష్టి తనపై సారించబడి
యున్నదనిగ్రహించిన చోరుడు దొంగ
తనమెలా చేయలేడో, విచక్షణకలిగిన
బుద్ధియనెడి రక్షకభటుడు తనను కని
పెట్టియున్నాడని తెలియగానే మన
స్సనే దొంగ విషయ సంగత్వమనెడి
చోరత్వమునకు దూరముగానుండును.

212 అద్దము ప్రతిబింబమును కలుగజేయు
శక్తిగలదైనను, మాలిన్యముతోగూడి
నపుడు ప్రతిబింబమును కలుగజేయ
లేదు. అలాగుననే అశుద్ధ అంతఃకరణ
ఆత్మచైతన్యమును ప్రతిబింబించలేదు.

213 తన మనుగడకు కారణమైన తోట
మాలికి రేకులను, సువాసనను, సర్వ
స్వమును సమర్పించుకొను పుష్పము
వలె నీ జీవితమును కూడా విశ్వనాథు
నికి సంపూర్ణముగా అంకితము చేసి
తరించు.

214 పగలంతయు కలలతోకదిలిపోయింది.
రాత్రంతయు ఊహలతో నిండిపో
యింది. కళ్ళుతెరిచేసరికి నా పడవ
నడి సముద్రములో నడుస్తున్నది.
పడవ వానివైపు చూశాను. బాబూ!
పడవ సుడిగుండానికి ఆహుతవుతు
న్నది" అన్నాడు.

215 విరహ జీవనమెంత వికాసమైనది? అదొక విచిత్ర వినోదము. మనస్సనే పడకపై, వియోగ గాథయనెడి స్వప్నాన్ని దర్శిస్తూ, మూగబాధ ననుభవిస్తూ, భగవంతుని కొరకు తపిస్తూ నిద్రించి, పరితపిస్తూ మేల్కొనే జీవనమెంత మాధుర్యము?

216 నీనుండి కదిలే సంకల్పాలు నదులవలె భిన్నమార్గాలలో పయనించి, చివరకు శాంతినిలయమైన హృదయ సాగరములో లీనమవుతాయి.

217 ఈ ప్రపంచ విషయ భోగక్రీడ వెనుక శకుని పాచికలే కదులు చున్నవి. జాగ్రత్త. తొందరపడి క్రీడలో కాలు పెట్టావా? ఖాళీచేతులతో తిరిగివెళ్ళ వలసి వస్తుంది.

218 ఓ రోగమా! నా దేహాన్ని ముట్టకు. నా దేహములోయున్న నా స్వామి కలతచెందుతాడు. ఓ శోకమా? నా హృదయాన్ని ఆవరించకు. నీ శోకాగ్నికి నా హృదయము నందలి నా ప్రియుడు కమిలిపోతాడు.

219 గింజపట్టినకంకి వంగుతుంది. జ్ఞానము కలిగినవ్యక్తి నమ్రత కలిగియుంటాడు.

220 పాము కుబుసమును విడచి తద్వారా అందమైన నూతన చర్మమును పొందు తుంది. మానవుడు కలుషితమైన మనోభావాలను త్యజించి శుద్ధమైన అంతః కరణ కలిగి శోభిస్తాడు.

221 ప్రేయసి ప్రియుని ప్రేమించుటకన్నా వేయిరెట్లు మిన్నగా భక్తుడు భగవం తుని ప్రేమించును.

గ్రహించి
222 బ్రతకడమే పరమార్థమని శ్రమించు అహర్నిశలు మానవుడు మధ్యకాలుం చున్నాడు.సుఖదుఃఖాల చివరకు తిలా దొర్లుతున్నాడు. గాని మృత్యు వడిలో పడుతున్నాడే పొందేం బ్రతుకువచ్చింది భగవంతుని దుకు అనెడి సత్యాన్ని గ్రహించలేక పోతున్నాడు.

223 మనస్సనెడి క్రూర మృగమును వధించుటకు సాధకుడు నిరంతరము సిద్ధముగనే యుండవలెను. వివేక వైరాగ్యములను, ధనుర్బాణములను సదా ధరించియే యుండవలెను.

224 అహంకారులైన విద్యావంతులకన్నా నిరహంకారులైన విద్యాహీనులే ఉత్త ములు.

225 ఎండమావిలోని నీరు ఇప్పటికీ ఏ ఒక్కరిదాహమును తీర్చలేదు. ప్రపం చము నందలి విషయసుఖాలు ఈ నాటికి ఏ మానవునికి శాశ్వత సుఖ మందించలేదు.

226 నిద్రించు శిశువుని లేపి ఆహారము పెట్టెదము. నిద్రలేవగనే తాను తిన లేదని శిశువు వాదించును. కర్మయందు అకర్మ ఇలాగే ఉండును.

11)

227 క్రోధమును పోగొట్టుకొనుటకన్నా క్రోధమెవరి స్వభావమో ఆలోచించు. క్రోధము అంతరిస్తుంది.

228 చచ్చిన వానిని గూర్చి బ్రతికినవాడు దుఃఖిస్తాడు. మనలో బ్రతికియున్న దెవరు? అహంకారము. దానిని చంపితే దుఃఖించే అవసరముండదు.

229 తాను సన్యాసినని భావించినంతవరకు తాను సన్యాసి కాజాలడు. తాను సంసా రినని భావించినచో సంసారియే నిజ మైన సన్యాసి.

230 భగవంతుని అనేక పుష్పములతో పూజించుట బహుకష్టము. ఒక్క హృదయపద్మము నిచ్చినచో భగవానుడు అమితానందము నొందగలడు.

231 నీవు ప్రయత్నించి పొందలేని ఆనందము గురు కృపచే నీకు లభిస్తుంది.

232 గురు సాన్నిధ్యములో భక్తి కదులుతుంది. గురు సందేశములో ముక్తి కలుగుతుంది.

233 నిద్రకు భయపడని నీవు మృత్యువును చూసి భయపడెదవేల? నిద్ర తాత్కాలిక మృత్యువని, మృత్యువు దీర్ఘ నిద్రయని నీకు తెలియదా?

234 ప్రతివ్యక్తీ భక్తుడయ్యే ఉన్నాడు. కానీ సంకల్ప తరంగములచే కదిలించబడి ఈ సత్యమును మరచిపోవుచున్నాడు.

235 కల్మషచిత్తుడువై నీవాచరించు పూజను భగవానుడు అందుకొనడు. హృదయ నైర్మల్యమును పొందుము. ఆతరువాత నీనుండి కదిలే ప్రతిపనీ పూజయే కాగలదు.

236 మనలను బంధించునది వస్తువులుకాదు వ్యక్తులూ కాదు. వాటిపై మనకున్న భ్రాంతియే. కనుక వదలవలసింది భ్రాంతినేగాని, వస్తువులను, వ్యక్తులను కాదు.

237 అహంకారమనునది అజ్ఞానపుఅనుంగు బిడ్డ. అజ్ఞాన సంతాన జాబితాలో పుష్టికరమైన శిశువు.

238 మనస్సులోని వాసనలే వాస్తవ క్లేశములు. మానవుని సదా శోకాగ్నికి ఆహుతిచేసే విషసర్పాలు.

239 నాస్తికుడు దేవుని నిరసించి నిరాకరించ గలడేమోగాని, నిరాకరించే తనను నిర్మూలించుకోలేడు.

240 ద్వేషాన్ని ప్రేమతో జయించాలి. లోభాన్ని త్యాగంతో జయించాలి.

241 అంతఃపురస్త్రీ దారిన వెళ్ళువారిని చూడగలదు. ఆమె ఇతరులకు కనుపించదు. అలాగే భగవానుడు మనలనందరిని గాంచును. మన మాతనిని దర్శించలేము.

242 ఆలోచనలను అరికట్టు. కోరికలను తగ్గించు. సామాన్య జీవితమును సాగించుచు, అసమానమైన భావములను కలిగి యుండు.

243 పొంచియున్న మృత్యువు ఏక్షణమైనను కబళించవచ్చు. సదాచార జీవనమును సాగించు. సర్వాత్మ భావమును త్వరపడి అనుభవించు.

244 సాత్త్వికాహారమును మితముగ భుజించుట అలవరచుకో. భుజించేముందు భగవానునికి అర్పించి భుజించుట నీకు అలవాటు కావాలి.

245 న్యాయార్జితమే నాణ్యమైన బ్రతుకును అందిస్తుంది.

264 ధూమముచే అగ్ని, కోశముచే కత్తి, మేఘముచే సూర్యుడు కప్పబడినట్లు మాయచే ఆత్మ కప్పబడియున్నది,

247 ప్రాణ బంధనమువలన వలలోచిక్కిన పక్షివలె మనసు నిగ్రహించబడుతుంది

248 తృష్ణ ఒక భయంకరమైన వ్యాధి. ఆశయ సిద్ధికి ఆశ ప్రతిబంధము.

249 మనసొక మహత్తర యంత్రము. శక్తి సమన్వితమైన కూడలి. మానసిక శక్తులను సక్రమ పద్ధతులలో వినియోగించుకొంటే అద్భుతఫలితాలొస్తాయి. అక్రమ పద్ధతులలో నడిపిస్తే వినాశకరమైన దుష్ఫలితాలొస్తాయి.

250 మలినపూరితమై క్రుళ్ళిపోయే ఒళ్ళు, రక్తధారలతో కంపుకుట్టే కళ్ళు బావు బ్రతుకుల మధ్య ఊగిసలాడే మాంసమయ శరీరము అజ్ఞానులకు ఆనందాలయము కావలసిందేగాని విజ్ఞులకు విహారక్షేత్రము జాబోదు.

12)

251 శ్రేయస్సు ప్రేయస్సు అనునవి తూర్పు పడమరల వంటివి. రెండూ ఒకచోట వుండేందుకు వీలులేదు.

252 ఒక చిన్న నిప్పురవ్వ అరణ్యాన్ని దహించి వేయునట్లు సత్పురుషుల సాంగత్యమున మన అజ్ఞానపు మూటలను దహించి వేస్తుంది.

253 నీటినుండి నేయి లభ్యంకాదు. ఇసుక నుండి తైలము ఉత్పన్నముకాదు. అగ్నిలో శీతల ముదయించదు ప్రపంచములో సుఖము లభించదు.

254 జీవిత రంగస్థలిపై జన్మ ప్రవేశద్వా
రము మృత్యువు నిష్క్రమణద్వారము.

255 పనిచేయకనే ఫలితాలాశించే మూర్ఖులు
సంఘంలో చీడ పురుగులవంటివారు.

256 ఏ మహాత్ముని వలన శిష్యుని యొక్క
అవిద్యా హృదయగ్రంధి పటాపంచ
లగునో అట్టివాడు గురువు.

257 పరిణామ శీలమైన మనస్సులో చెల
రేగే ఆశలకు పరిమితమైన శరీరము
ద్వారా రూపురేఖలు దిద్దలేక మనిషి
చెదిరిపోతున్నాడు.

13) చేయుట నిప్పు
258 వస్తువులను దగ్ధము
యొక్క సహజగుణమైనట్లు, పాపము
లను భస్మమొనర్చుట భగవన్నామము
యొక్క సహజ లక్షణమైయున్నది.

259 భవనము పెద్దదయినపుడు పునాది
కూడా లోతుగానే యుంటుంది.
అలాగే వ్యక్తి బాహ్యజీవన సౌందర
గ్యము అంతరంగిక శోభపై ఆధార
పడియుంటుంది.

260 కాలంలో జనించినది కాలంలో నశి
స్తుంది. కాలంలో కదిలిన శరీరము
కాలములో అంతరిస్తుంది.

261 ప్రాపంచిక భోగాలపై మనకున్న ఆశయే మనలను భగవంతునికి దూరం చేస్తున్నది.

262 పాలుపోసి పామును పెంచినట్లు, మమతలతో మానవుడు సంసార వృక్షాన్ని పోషించి పెద్దచేస్తాడు.

263 భగవానుని మరపించే భోగాలకన్నా, భగవంతుని స్మృతికితెచ్చే బాధలే శ్రేయస్కరము.

264 ప్రేమరహిత హృదయాలు శ్మశాన వాటికలు. అవగాహనలేని మనస్సులు అధర్మానికి ప్రతిరూపాలు.

265 ఓటికుండలో పోసిన నీరు ఎలా కారి పోవుచున్నదో, నవ రంధ్రముల శరీరమనే ఓటికుండలో ఆయువు అలా కరిగిపోతున్నది.

266 ఆవేశానికి ఆకృతి నివ్వడంలోనే వుంది జగత్తుయొక్క విశేషం. ఆవేశాలంతరించిన వ్యక్తికి ఈ ప్రపంచమొక నిరర్థక శ్మశానం.

267 మనసులో మమతలు నింపుకొని బాహ్యానికి విసర్జించడమనేది సన్యాసానికి సంకేతము కాదు. తనలోని ద్వంద్వ మనస్తత్వానికి నిదర్శనము.

268 అందము స్త్రీలోలేదు. ఊహలలో వుంది. తియ్యదనము చెరకులోలేదు. కల్పనలోవుంది. దుఃఖము జీవిలో లేదు అవగాహనలోవుంది. బలహీనత మనిషిలో లేదు. మతిలోవుంది.

269 విషయానురక్తిగల వ్యక్తికి వస్తుసేకరణయందు పరిశ్రమ, వాటిని రక్షించడములో శ్రమ, అనుభవించడంలో భ్రమ, ఆ తరువాత కనుపించేది లార్ధ్యము.

278 ప్రపంచాన్ని మరచి బ్రతుకు. భగవామని తలచి జీవించు.

271 విశ్వాసము పర్వతాలను కదిలిస్తుంది. సాగరచలనాన్ని నిరోధిస్తుంది. అగ్నిని చల్లబరుస్తుంది. నీటిని పల్లమునుండి ఎత్తునకు ప్రవహింపచేస్తుంది.

272 అనేకులతో కలసి వసించుట కలహము. ఇద్దరు వసించుట భాషణము. ఒక్కడేయుండుట భూషణము.

273 నీకు నేత్రాలుంటే ప్రకృతి శోభ గోచరిస్తుంది. నీలో సాధన చతుష్టయ సంపత్తి వుంటేనే మహాత్ముల వైభవం గోచరమవుతుంది.

274 కారాగారంలో యున్నవాడు శారీర
కంగా ఖైదీ. కోరికలమధ్య యున్న
వాడు మానసిక ఖైదీ.

275 అధిక భోజనము ఆయాసమునంది
స్తుంది. అల్పభోజనము నీరసమును
కల్గిస్తుంది. మితభోజనము ఆరోగ్య
మును ప్రసాదిస్తుంది.

276 మురికి నీటిని చిల్లగింజపొడితో శుభ్ర
పరచుకొనునాగున మలినమైన మన
స్సును శ్రీహరి నామస్మరణతో శుభ్ర
పరచుకోవాలి.

277 బాధలను చూసి భీతిచెందకూడదు.
దూరంగా పరుగెత్తకూడదు. భరించ
లేని బాధలలోనే మనకు భగవంతుడు
స్మృతిలో మెదుల్తాడు. హృదిలో
కదుల్తాడు.

278 శిశువుగా అవతరించేది, శవముగా
అంతరించేది దేహము. ఇది నవరం
ధ్రముల ఓటికుండ. ఒక క్షణాన
బెదిరిపోయే పక్షిగూడు. చూస్తుండ
గనే చితికిపోయే నీటిబుడుగ.

S. Subba Rao

279 మొక్క నుండి పువ్వు వికసించినట్లు, స్వార్థపూరిత మానవ సమాజము నుండి పుష్ప సౌందర్యముతో మహాత్ములుదయిస్తారు.

RAO'S HOME LIBRARY

Book No 104 ..... Dt ....

280 ప్రపంచముసత్యమని విశ్వసించువాడు కల్పవృక్షము క్రిందయున్నను కృశిస్తూనే ఉంటాడు. పరమాత్మ నిత్యమని భావించువాడు కౌపీనవంతుడైనను భాగ్యవంతుడై యుంటాడు.

భగవంతుడే సత్యము. భగవంతుడే
భగవదాను భూతియే మన జీవిత
ప్రేమద్వారా భగవానునితో ఐ
జీవిత గమ్యము.

త్యాగ జీవనమే ప్రేమ మార్గము.
క్షిత మార్గము. సున్నిత మార్గ
భావాలనే కఠినమైన రాళ్ళు తగల
కంటకాలు గ్రుచ్చుకోవు.

నడబిచూడు, చూసినడువు నడతc
తను కల్పిస్తుంది. నాణ్యతయే
అందిస్తుంది. బ్రతుకు సవ్యంగా సా
సత్య దేవుని సమీపిస్తుంది.

స్వామి సుందర చైతన